క్లుప్తంగా

మాతృసంరక్షణ దినోత్సవం



సమావేశంలో మాట్లాడుతున్న పీహెచ్‌సీ డాక్టర్ గులాబ్ రాజ్‌కుమార్

కాళ్ల: కాళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మాతృ సంరక్షణ దినోత్సవం సందర్భంగా మంగళ వారం గర్భిణులు, తల్లులకు అవగాహన సదస్సు నిర్వహించారు. పీహెచ్‌సీ డాక్టర్ గులాబ్ రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిం చిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గర్భి ణులు ముందస్తు దశలోనే పీహెచ్‌సీలో రిజిస్ట్రే షన్ చేయించుకోవాలన్నారు. టీకాలు, మం దులు ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తుం దని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎంపీహెచ్‌ఓలు హెన్రీ పాల్సన్, హరివెంకటేశ్వర్లు, ఏఎన్‌ఎంలు ఆశాలు, ఎమ్మెల్.హెచ్.పిలు పాల్గొన్నారు.

విద్యార్థులకు గుణాత్మక విద్య

సాక్షి, భీమవరం: భీమవరం ఎస్‌జేజీఎమ్ హైస్కూల్ విద్యార్థులకు గుణాత్మక విద్యనం దించడం ద్వారా ఉత్తమ విద్యార్థులుగా తీర్చి దిద్దుతున్నామని స్కూల్ హెచ్‌ఎం ధనం చెప్పారు. మంగళవారం ఉత్తమ విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేసిన సంద ర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వీవీఆర్ హనుమంతరావు, ఉపా ధ్యాయులు ఉమామహేశ్వరి, పద్మావతి, ఎ సాయిరామ్‌కుమార్, రుక్మిణి, లక్ష్మీరాజ్యం పాల్గొన్నారు.

క్రీడా పోటీల్లో ఎస్‌ఆర్‌కేఆర్ విద్యార్థుల ప్రతిభ



క్రీడా పోటీల్లో విజేతలను అభినందిస్తున్న దృశ్యం

సాక్షి, భీమవరం: జేఎన్టీయూకే సెంట్రల్‌జోన్ క్రీడాపోటీల్లో భీమవరం ఎస్‌ఆర్‌కేఆర్ ఇంజ నీరింగ్ కళాశాల విద్యార్థులు పలు విభాగాల్లో విజయం సాధించారని ప్రిన్సిపాల్ ఎం జగప తిరాజు చెప్పారు. రాజమహేంద్రవరం గైడ్ ఇం జనీరింగ్ కళాశాలలో నిర్వహించిన చెస్ పోటీల్లో బి ధార్మిక బృందం రన్నర్స్‌గా, ఒం గోలు రైస్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిం చిన బ్యాడ్మింటన్ ఉమెన్ విభాగంలో వి సాతి ్వక బృందం రన్నర్స్ గా, బాస్కెట్‌బాల్ మెన్ విభాగంలో బి జోషి టీం తృతీయస్థానంలో నిలిచిందన్నారు. క్రీడా పోటీల్లో విజేతలైన క్రీడాకారులను జగపతి రాజు, ఇన్‌చార్జ్ ఫిజికల్ డైరెక్టర్ సీహెచ్ హరిమోహన్, అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్ జి, సారిక, అవినాష్ అభినం దించారు.

ఏసుక్రీస్తు ప్రేమమయుడు

భీమవరం (ప్రకాశంచౌక్): ఏసుక్రీస్తు ప్రేమమ యుడని వైఎస్సార్ సీపీ నాయకులు గాదిరాజు రామరాజు అన్నారు. దీనా దెబోరా పరిచర్యల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థన భగత్ సింగ్ నగర్ పీపీఎం చర్చ్‌లో నిర్వహించారు. పీపీయం డైరె క్టర్ రెవ.స్టాన్లీ థామస్, రెవ.కే.జోయ్ దాస్ (హైదరాబాద్), దీనా దెబోరా పరిచర్యల వ్యవస్థాపకురాలు రెవ.డాక్టర్ దీనాకుమారి, విశిష్ట అతిథులుగా గాదిరాజు రామరాజు పాల్గొన్నారు. దీనా దెబోరా పరిచర్యల ఆధ్వ ర్యంలో చర్చిలో వైసీపీ నాయకులు గాదిరాజు రామరాజు ఆయన సతీమణి, భీమవరం మార్కెటింగ్ యార్డ్, డైరెక్టర్ సత్యశివపార్వతి దంపతులను పూలమాల, శాలువాలతో ఘనంగా సత్కరించారు.

వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

వీరవాసరం: రోడ్డు ప్రమాదాల నివా రణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిం చాలని వీరవాసరం ఎస్సై పి రమేష్ తెలి పారు. స్థానిక పోలీస్ స్టేషన్ కార్యాలయం ప్రాంగణంలో మంగళవారం రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలీస్ సిబ్బంది రహదారి నిర్మాణ పనులు సిబ్బంది పాల్గొన్నారు

పేదల పక్షపాతి ముఖ్యమంత్రి వైఎస్ జగన్



31వ వార్డులో లబ్ధిదారులతో మాట్లాడుతున్న గాదిరాజు సుబ్రహ్మణ్యంరాజు



ఉండిలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ, వైసీపీ నాయకులు

భీమవరం(ప్రకాశం చౌక్): పేదల పక్షపాతిగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తన పాలనలో పేద, మధ్య తరగతి వర్గాల అభివృద్ధికి పాటుపడు తున్నారని టూటౌన్‌లో జేసీఎస్ కన్వీనర్ గాదిరాజు సుబ్రహ్మణ్యంరాజు (తాతారాజు)అన్నారు. పట్టణం లోని 31వ వార్డులో మంగళవారం గృహసారథులు, పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి లబ్ధిదారు లతో సంక్షేమ పథకాలపై మాట్లాడారు. తాతారాజు వెంట గృహసారథులు, పార్టీ నాయకులు, కార్యక ర్తలు ఉన్నారు.

సమస్యలు లేని గ్రామాలే లక్ష్యం

భీమవరం అర్బన్: సమస్యలు లేని గ్రామాలే లక్ష్యం గా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని సర్పంచ్ బూరబత్తుల రామ్మూర్తి అన్నారు. భీమవరం మండలంలోని యనమదు ర్రులో మంగళవారం జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా కన్వీ నర్లు, గృహ సారథులు, పార్టీ నాయకులు ఇంటిం టికీ వెళ్లి మూడున్నరేళ్లలో చేపట్టిన సంక్షేమ పథకా లను వివరించారు. మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు బద్దా శాంతారామ్, చందు నాని, గృహ సారథులు, కన్వీనర్లు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా జగనన్నే మా భవిష్యత్తు

వీరవాసరం: జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాలను మండల వ్యాప్తం గా మంగళవారం 5వ రోజు ఉత్సాహంగా ప్రారం భించారు. గ్రామ కన్వీనర్లు, గృహ సారథులు, పార్టీ నాయకులు, అభిమానులు ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి ప్రజలకు పథకాలు వివరించారు. ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు మాట్లాడుతూ ప్రజా సమ స్యల పట్ల నిత్యం స్పందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి అంతా బాసటగా నిలవాలని కోరారు. వీరవాసరంతో పాటు రాయకుదురు, కొణి తివాడ, మడుగు పోలవరం, నేలపోగుల, బీజే పాలెం, తోలేరు, అండలూరు, నవుడూరు, పంజా వేమవరం, చింతలకోటి గరువు, వీరవల్లి వారి పాలెం, తోకలపూడి, వడ్డి గూడెం, మత్స్యపురి, మత్స్యపురిపాలెం, తోకలపూడి, నందమూరి గరువు, పెరికిపాలెం, బొబ్బనపల్లి మెంటేపూడి తదితర గ్రామాల్లో కార్యక్రమాలను గ్రామ కన్వీనర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు వైఎస్సార్ సీపీ నాయకులు ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో జేసీఎస్ కన్వీనర్ మానుకొండ ప్రదీ ప్‌కుమార్, గూడూరి ఓంకార్, గొలగాని సత్యనారా యణ, గడ్డం భారతి, చికెలే మంగతాయారు ఇళ్ల పూర్ణ బాల భారతి, పంజా ప్రసాదు, బీశెట్టి లక్ష్మి, నేతల జ్ఞాన సుందరరాజు, గడ్డం భాస్కరరావు, పం జా జానకి రామయ్య, బొల్లంపల్లి శ్రీనివాస్ చౌదరి నూకల కనకారావు, వేగేశ్న వర్మ రాజు, నాగరాజు శ్రీనివాసరాజు , కోడే అప్పారావు, కోడే వరలక్ష్మి, వైఎస్సార్ సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కొణితివాడలో..

వీరవాసరం: మా నమ్మకం నువ్వే జగన్, జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమన్ని మంగళవారం కొణితి వాడ పంచాయతీ పరిధిలో 64 మంది గృహ సారథులు 2,284 ఇళ్లను సందర్శించి జగనన్న సారథ్యంలోని వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అంది స్తున్న సంక్షేమం, అభివృద్ధి ఫలాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమం ముగింపు సందర్భం గా సర్పంచ్ బీశెట్టి లక్ష్మి, పార్టీ సీనియర్ నాయ కులు, కొణితివాడ గ్రామ వైస్ ప్రెసిడెంట్ నాగరాజు వెంకట శ్రీనివాస్ అధ్యక్షతన సచివాలయం కన్వీన ర్లకు, గృహసారథులకు ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో ఎస్.శ్రీనివాస రాజు, గ్రామ వైఎస్సార్ సీపీ ప్రెసిడెంట్ జోగి రామాంజనేయులు, సెక్రటరీ కాళ్ళ గోపాలకృష్ణ, బి.కోటేశ్వరావు, ఎంపీటీసీ–1 నాగరాజు పద్మకళ, ఎంపీటీసీ–2 పెంటకోటి సైదేశ్వరరావు, నాగరాజు గోపి రాజు, కడలి ధర్మారావు పాల్గొన్నారు.

వైఎస్ జగన్‌పైనే మా నమ్మకం అంటున్న ప్రజలు

కాళ్ల: వైఎస్ జగన్‌పైనే మా నమ్మకం అని ప్రజలే ముందుకొచ్చి చెబుతున్నానని వైఎస్సార్ సీపీ నాయకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం మంగళవారం మండలం లో ఉత్సాహంగా సాగింది. జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని వైఎస్సార్ సీపీ నేతలు వలంటీర్లు, గృ హసారథులు కన్వీనర్లు ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలు వివరించారు. ప్రతి ఇంటికీ వెళ్లి వారి అను మతితో ఇళ్లకు స్టిక్కర్లు అతికించారు. మండలంలో పెదఅమిరం, కోమటిగుంట, జువ్వలపాలెం, బొం డాడ గ్రామాల్లో పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఊరూవాడ సందడి

ఉండి: ఊరూవాడా మా నమ్మకం నువ్వే జగన్ కార్య క్రమంతో సందడి నెలకొంది. మంగళవారం ప్రతి గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజాప్రతిని ధులు ప్రతి ఇంటికీ వెళ్లి సర్వే నిర్వహించి ప్రజాభి ప్రాయాన్ని సేకరించారు. ఇంటింటికీ వెళ్లి జగన్‌మో హన్‌రెడ్డి స్టిక్కర్ ఇంటి యజమానుల సమ్మతి మేరకు అతికిస్తున్నారు. ఎంపీపీ ఇందుకూరి శ్రీహరి నారాయణరాజు, జెడ్పీటీసీ రణస్తుల మహంకాళి, సర్పంచ్ కమతం సౌజన్య, కమతం బెనర్జీ, జీ సుం దర్‌కుమార్, రణస్తుల మహంకాళి, అంగర రాం బాబు, శేషాద్రి శ్రీను, రాయి సతీష్, పాటూరి దొరబాబు పాల్గొన్నారు.

మోగల్లులో..

పాలకోడేరు: మోగల్లు సచివాలయం 2 పరిధిలో ఎం పీటీసీ కాటూరి శాంతకుమారి ఆధ్వర్యంలో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. గృహ సారథులు, సచివాలయం కన్వీనర్లు సర్వే నిర్వహించారు.

పల్లెల్లో విశేష స్పందన

ఆకివీడు: పల్లెల్లో నిర్వహిస్తున్న జగనన్నే మా భవి ష్యత్ కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోంది. గుమ్ములూరులో సర్పంచ్ కోట అనంత లక్ష్మీ జగ నన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. దుంపగడపలోని తిమ్మరాజు కాలనీలో వైఎస్సార్ సీపీ నాయకులు జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికీ వెళ్లి స్టిక్కర్లు అం టించారు. పథకాలను ప్రజలకు తెలియజేశారు. గ్రామ పార్టీ నాయకులు చిక్కాల రామాంజనేయు లు(చిన్నా),అన్యం కృష్ణ, శ్రీనివాస్, కురెళ్ల పొలు, కోయ అయ్యన్న, తవిటినాయుడు పాల్గొన్నారు.

జాతీయస్థాయి ఈ–యంత్ర ఇన్నోవేషన్‌లో ప్రతిభ



జాతీయస్థాయి పోటీల్లో ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

సాక్షి, భీమవరం: ఈనెల 5, 6 తేదీల్లో ఐఐటీ ముం బైలో జాతీయస్థాయిలో నిర్వహించిన ఈ–యంత్ర ఇన్నోవేషన్ ఛాలెంజ్‌లో భీమవరం ఎస్‌ఆర్‌కేఆర్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల బృందం ఎంపిక చేసిన పది టీముల్లో ఒకటిగా నిలిచిందని ప్రిన్సి పాల్ ఎం జగపతిరాజు చెప్పారు. ఎంపికైన ప్రగడ శ్రావణ్‌కుమార్, మట్టర్తి సాయి బ్రహ్మేంద్ర, మట్ట పర్తి దేవిహారిక, యలమర్తి మాధవి రత్నను మంగ ళవారం సత్కరించారు. టెక్నాలజీ సెంటర్ హెడ్ ఎన్ గోపాలకృష్ణమూర్తి, ఇన్నోవేషన్ బృందానికి మెంటర్‌గా కురెళ్ల పవన్‌కుమార్ వ్యవహరించారు. ముడి పత్తి నుంచి మోటారు సహాయంతో గింజను వేరుచేసి అనంతరం దాని నుంచి నూలు తయారు చేసేలా విద్యార్థులు పరిశోధనలో నిరూపించార న్నారు. కళాశాల ఏఐసీటీఈ, ఐడియా ల్యాబ్ సహ కారంతో ప్రాజెక్టు రూపొందించారని చెప్పారు. కళా శాల ఉపాధ్యక్షుడు సాగి విఠల్‌రంగరాజు, బీఆర్‌కే వర్మ, గన్నాబత్తుల పద్మారావు పాల్గొన్నారు.

నేడు తరటావలో పైప్‌లైన్‌కు భూమి పూజ

ఆకివీడు: తరటావ గ్రామంలో జలజీవన్ మిషన్ నిధులు రూ. 25 లక్షల వ్యయంతో పైప్‌లైన్ నిర్మా ణానికి డీసీసీబీ చైర్మన్ పీవీఎల్.నర్సింహరాజు బుధవారం భూమి పూజ చేస్తారని సర్పంచ్ కూన పరాజు ప్రసాదరాజు మంగళవారం చెప్పారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ యండగండి శ్రీను, ఎం పీపీ కఠారి జయలక్ష్మీ, పాల్గొంటారని చెప్పారు.

సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే



భీమవరంలో పూలేకు నివాళులర్పిస్తున్న నేతలు



వీరవాసరంలో చీరలు పంపిణీ చేస్తున్న దృశ్యం

సాక్షి, భీమవరం: దురాచాలను దూరం చేయాలంటే విద్యే ఏకైక మార్గమని నమ్మిన సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే అని, సామాజిక అస మానతలు రూపు మాపేందుకు ఆయన కృషి చేశారని నాయకులు అన్నారు. భీమవరంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ కార్యాలయంలో మంగళ వారం జ్యోతిరావు పూలే జయంతిని వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాల దుర్గా నాగమల్లేశ్వరరావు (బాబు), భీమవరం జెడ్పీ టీసీ కాండ్రేగుల నర్సింహరావు, పట్టణ వైఎస్సా ర్‌సీపీ కన్వీనర్ తోట భోగయ్య తదితరులు జ్యోతి రావు పూలే సేవలను కొనియాడారు. ఈ కార్యక్ర మంలో పార్టీ నాయకులు కామన నాగేశ్వరరావు, మానేపల్లి నాగన్నబాబు, కోడే విజయలక్ష్మి, ముల్లి నర్సింహమూర్తి, రేవూరి గోగురాజు, గాదిరాజు సుబ్రహ్మణ్యంరాజు(తాతరాజు), నల్లం రాంబాబు, చెల్లబోయిన సూర్యప్రకాష్, నల్లం రఘుబాబు, కోడే యుగంధర్, ఎంఎ పాషా, ఎస్‌కే సుభాణీ, ఎస్‌కే ఖాన్, పేరిచర్ల సత్యనారాయణరాజు, సాలా శ్రీను, గంటా సుందరకుమార్, పెచ్చెట్టి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో..

సాక్షి, భీమవరం: భీమవరంలో మంగళవారం మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమం లో డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు వై.రాము పాల్గొన్నా రు.పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు యస్‌వీయస్ శర్మ, జి ధనుష్, బి రాంబాబు, డోకల రవితేజ, కేతా ప్రమోద్, పిల్లి చంటిబాబు పాల్గొ న్నారు. పట్టణంలోని జాన్సీ లక్ష్మీబాయి బాలికో న్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

వీరవాసరంలో చీరల పంపిణీ

వీరవాసరం: జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఏఎంసీ చైర్మన్ కోటి పల్లి బాబు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వైఎస్సార్ సీపీ నాయకులు కోడే యుగం ధర్ కోరారు. నౌడూరు జంక్షన్‌లోని భరతమాత విగ్రహం వద్ద మంగళవారం నిర్వహించిన జ్యోతి రావు పూలే జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ముం దుగా ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. సుమారు 200 మందికి చీరలు పంపిణీ చేశారు. వీరవాసరంలో నిర్వహించిన కార్య క్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కోడే యుగంధర్, నియోజకవర్గ అధ్యక్షుడు కడలి ధర్మారావు, గొలగాని సత్యనారాయణ, గూడూరు ఓంకారం, బీసెట్టి లక్ష్మి, నల్లమిల్లి వేణుక, భవాని యాదవ్ నేతల జ్ఞాన సుందర్రాజు తదితరులు పాల్గొన్నారు

ఎస్పీ కార్యాలయంలో పూలే జయంత్యుత్సవం

సాక్షి, భీమవరం: మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని భీమవరంలోని ఎస్పీ కార్యాయలంలో మంగళవారం నిర్వహించారు. ఎస్పీ యు రవిప్ర కాష్ తదితరులు పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రవిప్రకాష్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే జీవితం నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) ఏవీ సుబ్బరాజు,ఏఆర్ డీఎస్పీ ఎం సత్యనారాయణ, ఆర్.ఐ శ్రీకాంత్ పాల్గొన్నారు.

80 మందికి కంటి వైద్య పరీక్షలు

వీరవాసరం: చింతలకోటిగర్వులో డాక్టర్ ఎల్‌వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ సంయుక్త ఆధ్వర్యంలో సర్పంచ్ దాసరి మహలక్ష్మి అధ్యక్షతన ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. కె.వి.డి.ప్రసాద్ మాస్టర్ ప్రోత్సాహంతో దాతల సహకారంతో ఈ శిబిరంలో అవసరమైన వారికి తక్కువ ధరలో కళ్ల జోడు అందించి, ఉచితంగా ఆపరేషన్లు చేయి స్తామని తెలిపారు. 80 మందికి ఉచిత కంటి పరీ క్షలు నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ఉప సర్పం చ్ దాసరి మాణిక్యాలు, ఎంపీటీసీ కొల్లేపర శ్రీనివా సరావు, పినిశెట్టి వెంకట రామారావు, పినిశెట్టి పోలి రాజు, కాకిలేటి రామలక్ష్మి, లంకలపల్లి నరసింహ రావు, దాసరి సత్యనారాయణ, దాసరి శ్రీరంగనా యకులు, కాకిలేటి సీతారాముడు పాల్గొన్నారు.

సీఎం వైఎస్ జగన్‌కు విశేష ప్రజాదరణ

- డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు ధీమా
- కోపల్లెలో గడపగడపకు మన ప్రభుత్వం



గడపగడపకు మన ప్రభుత్వంలో భాగంగా కోపల్లెలో లబ్ధిదారులకు బ్రోచర్ అందిస్తున్న పీవీఎల్

కాళ్ల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి విశేష ప్రజాదరణ ఉందని, ముఖ్యంగా పథకాల లబ్ధిదారులైన మహిళలంతా వైఎస్సార్ సీపీ ప్రభు త్వానికి అండగా నిలుస్తారని డీసీసీబీ చైర్మన్ పీవీ ఎల్ నరసింహరాజు ధీమా వ్యక్తం చేసారు. కాళ్ల మండలం కోపల్లెలో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఎంపీపీ పెనుమత్స శిరీష విశ్వనాథ్ రాజు ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి గడపకూ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించి, ప్రజల సమస్యలు అడిగి తెలుసుకు న్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగ నన్నే మా భవిష్యత్తు కార్యక్రమానికి విశేష స్పం దన వస్తోందన్నారు. ఉండి నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో ప్రజలు ఎదురొచ్చి జగన్ మా భవిష్యత్ అని చెబుతున్నారని స్పష్టం చేశారు. ప్రతిపక్షాలు మనుగడ కాపాడుకోవటం కోసం లేనిపోని ఆరోపణలు చేస్తూ దిగజారుడు రాజకీ యాలు చేస్తున్నారని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో మరోసారి జగన్‌మోహన్ రెడ్డిని ముఖ్య మంత్రిని చేసేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఉండి నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీని గెలిపించుకుని జగన్‌కు కానుకగా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో డ్రైనేజి సమస్యతో స్థానికులు ఇబ్బంది పడుతున్న దృష్ట్యా మండల పరిషత్ నిధులు రూ.3 లక్షలతో అభివృద్ధి పనులకు పీవీయల్ భూమి పూజ చేశారు. జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పచ్చి గోళ్ల సోమేశ్వరరావు, జిల్లా సర్పంచుల ఛాంబర్ అధ్యక్షుడు కొలుకులూరి ధర్మరాజు, పెనుమత్స విశ్వనాథరాజు, కోపల్లె సొసైటీ అధ్యక్షుడు వేగేశ్న జయ రామ కృష్ణంరాజు, కలవపూడి సొసైటీ అధ్యక్షుడు పెనుమత్స ప్రసాద్ రాజు గణేశ్న రాం బాబు, వీరమల్లు బోసు, మన్నే నాగరాజు, దంతు లూరి కోటేశ్వరాజు, కూచింపూడి లక్ష్మీపతి రాజు, సాగిరాజు హరి వర్మ, గుండు నాగేశ్వరరావు, రుద్ర వెంకటరావు, పెనుమత్స రంగరాజు, సాగిరాజు సుబ్బరాజు, బోనం శివకుమార్, బొత్స అచ్చారావు పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభి మానులు,అధికారులు, వలంటీర్లు పాల్గొన్నారు.

నేడు ఆకివీడులో గడప గడపకు..

ఆకివీడు: గడపగడపకూ మన ప్రభుత్వం కార్య క్రమం ఈ నెల 12న ఆకివీడులోని సచివాలయం –2లోని 5వ వార్డులో బుధవారం నిర్వహించను న్నట్టు డీసీసీబీ చైర్మన్ పీవీఎల్.నర్సింహారాజు మంగళవారం తెలిపారు. నియోజకవర్గంలో 129వ రోజు నిర్వహించనున్న ఈ కార్యక్రమం మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వలంటీర్లు, సచివా లయ సిబ్బంది, మండలస్థాయి అధికారులు హాజ రవుతారని చెప్పారు.

వార్డు సభ్యుల ఫిర్యాదుపై మోగల్లులో విచారణ



మోగల్లులో విచారణ చేస్తున్న ఈవోపీఆర్డీ రెడ్డియ్య

పాలకోడేరు: పాలకోడేరు మండలం మోగల్లు పం చాయతీలో అవకతవకలు జరిగాయని వార్డు సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈవోపీఆర్డీ వి.రె డ్డియ్య మంగళవారం విచారణ చేశారు. ఈ విచారణలో రికార్డులు సక్రమంగా లేవన్న విష యాన్ని గుర్తించారు. కార్యదర్శి కె వెంకటరాజు పం చాయతీ లావాదేవీలకు సంబంధించి అవకతవక లకు పాల్పడ్డారని విచారణ సమయంలో కొంత మంది పంచాయతీ పాలకవర్గ సభ్యులు, అధికార పార్టీ నేతలు విచారణ అధికారి దృష్టికి తీసుకు వచ్చారు. ఈ విచారణలో పరస్పరం పలు ఆరోప ణలు చేసుకున్నారు. పంచాయతీ నిధులు దుర్విని యోగం అయ్యాయని నిబంధనలకు విరుద్ధంగా పంచాయతీ బోర్డు సమావేశాల్లో కార్యదర్శి ఒక రిద్దరు చెప్పిన విధంగా నడుచుకుంటున్నార న్నారు. పంచాయతీ చెరువులో చేప పిల్లలు విడిచి పెట్టామని చెప్పే విషయంలో అవకతవకులు జరి గాయన్నారు. ఒక్కో చేప పిల్లను రూ.150 చెప్పిన కొనుగోలు చేసినట్టు రికార్డులో ఉన్న విషయాన్ని విచారణ సమయంలో ఫిర్యాదుదారులు అధికార దృష్టికి తీసుకువచ్చారు. గ్రామంలో పూర్తయిన పనులకు సంబంధించి బిల్లు పెట్టేందుకు ప్రయతి ్నస్తున్నారని ఆరోపించారు. ఉపసర్పంచ్, సర్పంచ్ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకు నచ్చిన వారికి పంచాయతీలోని పనులను ఏక పక్షంగా అప్పగిస్తున్నారన్నారు. దీనిపై ఈవోపీఆర్ మాట్లాడుతూ పంచాయతీ తీర్మానం లేకుండా ముందుగానే చేప పిల్లలను వదిలిపెట్టి తర్వాత తీర్మానం చేసి హడావిడిగా బిల్లులు డబ్బులు డ్రా చేసినట్టు విచారణలో గుర్తిం చామన్నారు.విచారణలోని అంశాలను నివేదిక రూపంలో ఉన్నతాధికారులకు పంపిస్తామని తెలి పారు ఈ విచారణలో వార్డు సభ్యులు పెన్మత్స వెం కటరాజు, పెన్మత్స బలరామకృష్ణంరాజు , పాలక వర్గ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీల్లో విజేత వీరవాసరం బాబు లెవెన్స్

సాక్షి, భీమవరం: భీమవరంలోని కేజీఆర్‌ఎల్ కళా శాల ఆవరణలో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో వీర వాసరం బాబులెవెన్స్ ప్రథమ బహుమతిని గెల్చు కుంది. పది రోజులుగా నిర్వహించిన క్రికెట్ పోటీల్లో విజేతలకు మంగళవారం బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతిగా వీరవాసరం జట్టుకు రూ. లక్ష, భీమవరం సత్యం లెవెన్స్ జట్టుకు ద్వితీయ బహుమతిగా రూ. 50 వేలు నగదును అం దజేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ మెంటే రామ్ మనోహర్, చెనమల్ల చంద్రశేఖర్, బండి రమేష్ కుమార్, కోమటి రవికుమార్, వర్మ, టి శ్రీను పాల్గొన్నారు.

వలంటీర్‌పై విచారణ

పాలకోడేరు: వలంటీర్ విధి నిర్వహణలో అల సత్వం వహిస్తోందని కొంత మంది ఇచ్చిన ఫిర్యాదు మేరకు మంగళవారం మండల విస్తరణాధికారి రెడ్డి య్య విచారణ చేశారు. గొరగనమూడికి చెందిన వలంటీర్ దుర్గ తమకు ప్రభుత్వ పథకాలు తెలియ జేయడం లేదని, విధులకు సక్రమంగా హాజరు కావడం లేదని అదే క్లస్టర్‌కు చెందిన 11 మంది ఫిర్యాదు చేశారు. దీనిపై రెడ్డియ్య విచారణ చేశారు. నివేదికను ఉన్నతాధికారులకు పంపిస్తామన్నారు.

ఉపాధి పనుల ప్రారంభం

ఉండి: వేసవి దృష్ట్యా జాతీయ ఉపాధి హామీ పనులు చేసే వారంతా తగు జాగ్రత్తలు పాటించాలని యండ గండి సర్పంచ్ గోగులమండ చినకృష్ణమూర్తి అన్నారు. మంగళవారం గ్రామంలో ఉపాధిహామీ పనులను ఆయన ప్రారంబించారు. ఈ సందర్భంగా సుమారుగా 10 గ్రూపుల సభ్యులకు 98 మంది హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ సాయి,తదితర పం చాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడకంతో పర్యావరణానికి హాని

భీమవరం (ప్రకాశంచౌక్): భీమవరం మున్సిపాలిటీ సచివాలయ శానిటేషన్ అండ్ ఎన్విరాన్‌మెంట్ సెక్రట రీలు పీపీ రోడ్డులో బృందాలుగా ఏర్పడి షాపుల యజ మానులపై ప్లాస్టిక్ రైడ్ చేసి ఆకస్మిక తనిఖీలు నిర్వహిం చారు. ప్లాస్టిక్ కవర్లు బ్యాన్ చేశారని వాటిని వాడడం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధం అని షాపు యజమా నులకు తెలియజేశారు. నిబంధనలకు విరుద్ధంగా 120 మైక్రాన్ కన్నా తక్కువ గెజ్ ఉన్న ప్లాస్టిక్ కవర్లు, వస్తు వులు వాడుతున్న వారిపై పెనాల్టీ విధించారు. ప్లాస్టిక్ కవర్లు వాడటం వల్ల పర్యావరణానికి ముప్పు వాటిల్లు తుందని అన్నారు.

అందరివాడు బీఆర్ అంబేడ్కర్



చెరుకుమిల్లిలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన నన్నేటి పుష్పరాజ్

ఆకివీడు: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అందరి వాడని మాల మహా నాడు రాష్ట్ర అధ్య క్షుడు నన్నేటి పుష్ప రాజ్ చెప్పారు. చెరుకుమిల్లిలో నూత నంగా ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహాన్ని మంగళవారం ఆయన ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో పుష్పరాజ్ మాట్లాడుతూ మహోన్నత వ్యక్తి జ్యోతిరావు పూలేను గురు వుగా ప్రకటించుకున్న గొప్ప వ్యక్తి అంబేడ్కర్ అన్నారు. చెరు కుమిల్లి సర్పంచ్ నందమూరి ప్రకాశం అంబేడ్కర్ విగ్రహాన్ని నెలకొల్పి పలువురికి ఆదర్శంగా నిలిచారని అభినందించారు. బహుజన జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర చైర్మన్ కోనా జోసఫ్, సర్పంచ్ నందమూరి ప్రకాశం అధ్యక్షత వహించగా సర్పంచ్‌లు గాలి సామ్రాజ్యం, చిట్టిబాబు, ఆకివీడు నగర పం చాయతీ వైస్‌చైర్మన్ వంగా జ్యోత్స్న, ఎరిచర్ల గ్లాడ్‌సన్, సాంబ ర్లిన్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, బహుజన సంఘ వ్యవస్థా పక అధ్య క్షుడు సోడదాసి గంగయ్య, సందీప్, ఎరిచర్ల ప్రసాద్, వారా మోషే, కరుణామయ యూత్, అంబేద్కర్ యూత్, స్త్రీల సమాజం, సంఘస్తులు పాల్గొన్నారు.